

సాగర్ రింగ్‌రోడ్డు చౌరస్తాలో నిర్మిస్తున్న స్కై ఫ్లైఓవర్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

## తుది దశకు స్కై ఫ్లైఓవర్ పనులు

**● సంక్రాంతిలోపు పూర్తి: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**

చంపాపేట, జనవరి 4: సాగర్ రింగ్‌రోడ్డు చౌరస్తాలో నిర్మిస్తున్న స్కై ఫ్లైఓవర్ పనులు తుది దశకు చేరుకున్నాయని, నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని సాగర్ రింగ్‌రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న స్కై ఫ్లైఓవర్ నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్ఆర్‌డీపీ పనుల్లో భాగంగా రూ.658 కోట్లతో ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఫ్లైఓవర్లు, అండర్ పాస్ రోడ్లను నిర్మించామని తెలిపారు. ఎల్బీనగర్ చౌరస్తా, నాగోల్ చౌరస్తా, కామినేని చౌరస్తా, చింతలకుంట చౌరస్తా, బైరామల్‌గూడ చౌరస్తాల్లో నిర్మించిన ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌తో ఆ కూడళ్ల వద్ద సిగ్నల్ ఫ్రీ వ్యవస్థగా మారిపోయాయన్నారు. అలేఖ్య టవర్స్ వద్ద నూతనంగా చేపట్టిన సెకండ్ లెవల్ స్కై ఫ్లైఓవర్ పనులు తుది దశకు చేరుకున్నాయని సంక్రాంతిలోపు పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్రబోయిన శ్రీనివాసరావు, గజ్జెల మధుసూదన్‌రెడ్డి, జక్కిడి మల్లారెడ్డి, మధుసాగర్, మహేశ్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి

అర్హులందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నర్సింహులు సూచించారు. గురువారం ఉప్పుగడ్డతండాలో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ నేజీ, ఉపసర్పంచ్ నేనావత్ రాజునాయక్, వార్డు సభ్యులు మోహన్‌నాయక్, దేశ్యానాయక్, కె.శాంతి, లక్ష్మి సేవ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు. **– మహేశ్వరం, జనవరి 4**



## అయోధ్య రాములవారి అక్షింతలు పంపిణీ

అయోధ్య రామజన్మ భూమిలో ఈనెల 22వ తేదీన జరగనున్న రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ నేపథ్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న అక్షింతల యాత్రల్లో భాగంగా గురువారం గడ్డిఅన్నారం డివిజన్ లలితానగర్ శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి దేవాలయం నుంచి కాలనీల్లో అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వూర నర్సింహా గుప్తా, బీఆర్ఎస్ యువ నాయకుడు గండి సన్నీ యాదవ్, గౌతంనగర్ కాలనీ అధ్యక్షుడు కళ్లెం మధుసూదన్‌రెడ్డి, అనంతాచారి తదితరులు పాల్గొన్నారు. **– ఎల్బీనగర్, జనవరి 4**

## హైదరాబాద్ 'టాక్' కమిటీ మెంబర్‌గా మహేశ్

హయత్‌నగర్, జనవరి 4: హైదరాబాద్ టాక్ (టెలికాం అడ్వైజరీ) కమిటీ మెంబర్‌గా హయత్‌నగర్‌కు చెందిన బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేశ్ నియమితులైనట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మరింత రెట్టింపు ఉత్సాహంతో పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని, నామినేటెడ్ పదవీని అందజేసిన పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఆడ బిడ్డలకు వరం కల్యాణలక్ష్మి

**● కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశంలో ఎక్కడా లేవు ● చెక్కుల పంపిణీలో మాజీ మంత్రి, ఎమ్మెలే సబితాఇంద్రారెడ్డి**

బడంగ్‌పేట, జనవరి 4: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన షాదీముబారక్, కల్యాణ లక్ష్మి పథకాలు ఆడ బిడ్డలకు వరం లాంటిదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బాలాపూర్ మండల పరిధిలోని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 58 మందికి, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 44 మందికి, జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో 77 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను గురువారం ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరే విధంగా చొరవ తీసుకున్నారని, పక్షపాతం లేకుండా అందరికీ సంక్షేమ ఫలాలు అందించామన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో పక్షపాతం లేకుండా అర్హులందరికీ చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను మాజీ సీఎం కేసీఆర్ తీసుకువచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బడంగ్‌పేట, డిప్యూటీ మేయర్ ఇబ్రాంశేఖర్, కమిషనర్లు సుమన్ రావు, వాని రెడ్డి, వసంత రెడ్డి, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బడంగ్‌పేటలో లబ్ధిదారులుకు చెక్కులు అందజేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చిత్రంలో డిప్యూటీ మేయర్ ఇబ్రాంశేఖర్, కమిషనర్ సుమన్‌రావు



'వికసిత్ భారత్' కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

## మరో పదేండ్లలో దేశం మొదటి స్థానం

**● కేంద్ర గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి**

మహేశ్వరం, జనవరి 4: దేశం అభివృద్ధి చెందాలంటే సంపద ఉండాలని, మరో పదేండ్లలో భారతదేశం ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా నిలువబోతుందని కేంద్ర గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. గురువారం మహేశ్వరం మండల పరిధిలోని మాణిక్యమ్మగూడలో ఏర్పాటు చేసిన 'వికసిత్ భారత్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. నవంబర్ 15న జార్ఖండ్‌లో నరేంద్ర మోడీ వికసిత్ భారత్ అనే కార్యక్రమాన్ని చేపట్టారని, వికసిత్ భారత్ ప్రాధాన్యతను ప్రజలకు తెలిపేందుకే ఈ ప్రాంతానికి రావడం జరిగిందన్నారు. పేదలకు ఉచిత బియ్యాన్ని అందించిన ఘనత పీఎం మోడికే దక్కుతుందని, మోడీ నాయకత్వంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూరజ్‌కుమార్, జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి, తహసీల్దార్ మహమూద్ అలీ, మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నం బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, నాయకులు అందె లశ్రీరాములు, సుదర్శన్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీపీ సునీత, సర్పంచ్ చంద్రయ్యగౌడ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 'కశ్మీరీ యువజన ఉత్సవాలు'



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర డైరెక్టర్ ఎ.ఆర్.విజయారావు

సైదాబాద్, జనవరి 4: కేంద్ర హోం, క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు, నెహ్రూయువ కేంద్ర సంఘటన్ సంయుక్త ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లోని కో ఆపరేటివ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో శుక్రవారం నుంచి ఆరు రోజులపాటు జరిగే కశ్మీరీ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం–2024ను నిర్వహిస్తున్నట్లు నెహ్రూయువ కేంద్ర సంఘటన్ ఏపీ, తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల డైరెక్టర్ ఎ.ఆర్. విజయారావు తెలిపారు. సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఎస్బీహెచ్ కాలనీలోని తెలంగాణ నెహ్రూయువ కేంద్ర సంఘటన్ కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ.. ప్రజల్లో జాతీయ ఐక్యత, సమగ్రతను శాంతి నెలకొల్పటానికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సాంస్కృతిక, పరిశ్రమ, చారిత్మాక అంశాల్లో యువతలో మార్పు తీసుకొని రావటానికి, వారిలో స్వయం ఉపాధి పట్ల ఆసక్తి కల్పించే దిశగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలోని 15 రాష్ట్రాల యువజన సంఘాల సభ్యులు పాల్గొంటారని, యువతీ యువకులు పరస్పరం తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తం చేయటంతోపాటు, స్వయం ఉపాధి అవకాశాలల్లో శిక్షణ ఇవ్వటం, నగరంలో ప్రసిద్ధి చెందిన కట్టడాలను సందర్శిస్తారని తెలిపారు. అనంతరం కశ్మీరీ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం పోస్టర్‌ను కార్యాలయ సిబ్బందితో కలిసి ఆమె ఆవిష్కరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బడంగ్‌పేట, జనవరి 4: రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ వెంకట్ రెడ్డి కథనం ప్రకారం.. చంద్రాయన్‌గుట్ట వైపు నుంచి షాహీన్‌నగర్‌కు ఏపీ29ఏఆర్5053 నంబర్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఎర్రకుంట చౌరస్తా దగ్గర శ్రీశైలం హైవే వైపు నుంచి ఎదురుగా వస్తున్న ఏపీటీ5487 నంబర్ లారీ కొనడంతో గుర్తు తెలియని వ్యక్తి (39) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## గడప గడపకు రామయ్య అక్షింతలు

అయోధ్య రామజన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో తీసుకవచ్చిన అక్షింతలను మండలంలో ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దెబ్బడగూడ సర్పంచ్ ఏనుగు శ్రావణి జంగారెడ్డి, సభ్యులు శ్రీనివాస్ గుప్తా, కల్లెం భూమిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, మనోహర్ గుప్తా, సాంబయ్య, భక్తులు పాల్గొన్నారు. **– కందుకూరు, జనవరి 4**



## ప్రజలంతా గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

అర్హులైన ప్రజలంతా గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట్‌రాములు, తహసీల్దారు గోపాల్ సూచించారు. గురువారం మండలంలోని కొలనుగూడస, బైరాగిగూడ, కటికపల్లి, మీర్‌ఖాన్‌పేట్, జబ్బార్‌గూడ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలనలో వారు పాల్గొన్ని దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎచ్ఓ సునీల్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు. **– కందుకూరు, జనవరి 4**